TRC
TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

# తెలంగాణ రిసోర్స్ సెంటర్

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో **04.04.2014,** శనివారం సాయంత్రం హిమాయత్‌నగర్ లోని చంద్రం భవన్‌లో ఈ వారం **'తెలంగాణ సాధన మరియు పునర్నిర్మాణంలో–సీనియర్ సిటిజన్స్ పాత్ర'** అనే అంశంపై 103'వ చర్చా కార్యక్రమం జరిగింది.

ఈ చర్చా కార్యక్రమంలో వక్తలుగా: సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ **ప్రొ. ఎస్ శ్రీధరస్వామి,** సీనియర్ హైకోర్టు న్యాయవాది **శ్రీ భాస్కర్ బెన్ని,** ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ముస్లిం ఫ్రంట్ కన్వీనర్ **శ్రీ మునీరుద్దీన్ ముజాహిద్, శ్రీ వి. చలపతిరావు,** తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, **శ్రీ చందా రాములు,** తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్......మొ॥ పాల్గొన్నారు.

ఎన్నో పోరాటాల, త్యాగాల ఫలితం ఈ రోజు తెలంగాణ ముసాయిదా బిల్లు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి వచ్చింది. కిరణకుమార్ రెడ్డిలాంటివాళ్ళు ఎంతమంది బాబులు అడ్డుకున్నా తెలంగాణ వస్తుంది. అయితే ఈ వచ్చిన లేదా వస్తున్న తెలంగాణ పునర్నిర్మాణం ఎలా ఉండాలి అనేది చాలా ముఖ్యం ఈ తెలంగాణలో ఇప్పుడు ఇప్పుడు కొనసాగితే, నిరుద్యోగాలు కొనసాగితే తెలంగాణ వచ్చి ఏం ప్రయోజనం? కాబట్టి ఈ 60 సం॥మొత్తం తెలంగాణ ప్రజానీకం ఏ సమస్యలైతే ఎదుర్కొన్నారో ఆ సమస్యలు పరిష్కారం కావడమే తెలంగాణ రాష్ట్ర సాధనకు అర్థం ఉంటుంది. కాబట్టి ఉద్యోగాలలో ప్రాముఖ్యత మాత్రం తెలంగాణ ప్రాంతం వాళ్ళకు ఇవ్వాలి. దీన్ని 6 పాయింట్ ఫార్ములా రపకారం అయితే 4 సం॥లు ఇక్కడ ఉన్న వాళ్ళు లోకల్ అవుతున్నారు. కాబట్టి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు పూర్వం లొకాలిటీ ప్రకారంఉద్యోగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి.

రెండవది రైతుల ఇబ్బందులు, సమస్యలు పరిష్కరించి రైతులను ఆత్మహత్యలకు పాల్పడకుండా చెయ్యాలి. రైతులకు సంబంధించిన అన్ని సదుపాయాలు కల్పించాలి. అంటే కృష్ణ, గోదావరి నదులలో చట్టపరంగా తెలంగాణకు రావాల్సిన వాటాను తెలంగాణకు దక్కేలా చూడాలి. లేకపోతే ఈ రైతుల ఆత్మహత్యలు కొనసాగుతాయి. వ్యవసాయాన్ని అన్ని విధాలా ప్రోత్సహించే వ్యవస్థను పునరుద్ధరించాలి. గొలుసు చెరువుల విధానాన్ని పునరుద్ధరించాలి. విద్యారంగంలో పాఠ్య ప్రణాళిక లో తెలంగాణ చరిత్రను చేర్చాలి. శాస్త్రీయ విద్యా విధాన్ని ఏర్పాటు చెయ్యాలి. తెలంగాణ వ్యాప్తంగా నిర్వీర్యమైన ప్రాధమిక పాఠశాలలను పటిష్టపరచాలి. అదేవిధంగా ఆరోగ్యపరమైన విషయాలలో హాస్పిటల్స్‌ను పటిష్టపరచాలి. గ్రామాలలో ప్రాధమిక చికిత్సాలయాలను ఏర్పాటు చెయ్యాలి. అదేవిధంగా అతీగతీ లేని దేవాదుల లాంటి ప్రాజెక్టులు కాకుండా పటిష్టమైన ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టాలి.

ఇవన్నీ జరగాలంటే సమాజం పట్ల బాధ్యత ఉన్న నాయకత్వాన్ని ఎన్నుకోవాలి. ఆంధ్ర వ్యాపారుల లాభాలకు,

TELANGANA RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

కమీషన్లకు లొంగని నాయకత్వాన్ని తెలంగాణలో ఏర్పాటు చేసుకోవాలి. వీటన్నిటికంటే ముందు తెలంగాణను నష్టపరిచే అంశాలు చాలా ఉన్నాయి. ప్రధానంగా 10 సం॥ల ఉమ్మడి రాజధానిని ఒప్పుకోకూడదు. తెలంగాణ ఆదాయం,, ఉన్నత విద్య, న్యాయ వ్యవస్థ మొ॥లగు అంశాలపై ఉన్న ఆంక్షలను తొలగించాలని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరహరి, నలమాస కృష్ణ, టిఆర్‌సి ఛైర్మన్ వేదకుమార్, కొమ్మిడి నర్సింహారెడ్డి, కుమార శివకుమార్, ప్రొ॥ అన్వర్‌ఖాన్, వెంకట రాజేశ్వరరావు, వాగేష్, పిట్టల శ్రీశైలం, కోటగిరి జయవీర్ తదితరులు పాల్గొన్నారు.

**బోనకుర్తి సోమేశ్వర్**

**కో-ఆర్డినేటర్, టిఆర్‌సి**